మ్యాడ్ ఫర్
ఈచ్ అదర్‌గా
తిరిగిన వారు
మోడ్ ఫర్
ఈచ్ అదర్‌లో
కన్పించారా?

బి. అరుణాదేవి కథ

# ప్రణయరాగం

"హల్లో! చంద్రుడూ! హౌ డూ యూ డూ?! గుడ్ నైట్ చుక్కతో హౌడూ యూ ఫీల్?"

"ఎవరినే సాహితీ పలకరిస్తున్నావు. ఇంత రాత్రివేళ" బాల్కనీలో కెళ్ళినుంచున్న ఫ్రెండ్‌నుద్దేశించి అడిగింది చంద్ర.

"న్యూ ఇయర్ సందర్భంగా నా నేస్తాల్ని విష్ చేస్తున్నానే 'వేసవిలో తప్ప మా అనుభూతికి మీరు పాలుపంచుకోరుగా' అన్న కోపంతో వున్నారేమో, నే బయటికి వెళ్ళగానే వెన్నెలని మంచులా కురిపించి నన్నే అయిస్ చేయాలని చూస్తే కరిగిపోకుండా సరదాగా పలకరించాను" లోపలికొస్తూ తలుపులు వేస్తూ అంది సాహితి.

తలుపులు మూసిందేకాని మనసులోని తలపు టూహలు మంచువెన్నెల్లా రివ్వుమని తాకుతూంటే, అణచుకోలేని కోరికల్లా, భావాలు అనురాగాలు ఒకదానితో ఒకటి పెనవేసుకుని వెచ్చటి అనుభూతిని కలిగిస్తున్నాయి.

వారం రోజులుగా పెళ్ళి గురించి 'అభినవ్' చేస్తున్న ప్రతిపాదాన్ని తను చదువు పేరిట సున్నితంగా త్రోసిపుచ్చుతూ వస్తుంది. నిజానికి అభ్యంతరం చెప్తుంది తన మనసు మాత్రమే.

పెళ్ళితో అప్పటివరకు కంటున్న కలలు యధార్థం కావాలి. కాని ఆ కలలకు పెళ్ళి సమాప్తం కారాదు. ఈ అభిప్రాయాన్ని బలపరుస్తూ ఆనాటి సాయంకాలం ఓ ఫ్రెండ్ పెళ్ళి రిసెప్షన్‌లో జరిగిన సంఘటన మరోసారి కళ్ళముందు నిలిచింది...

ఏడాది క్రితమే ప్రేమించి పెళ్ళి చేసుకున్న తన స్నేహితురాలు, ఒంటరిగా



రావడం చూసి 'మీ' శ్రీవారు రాలేదు, ఒక్కదానివే వచ్చావేమిటి'' అని ఫ్రెండ్సం తా చుట్టుముట్టి అడిగేసరికి, తమా తేలికగా నవ్వేస్తూ ఆ అవునుమరి— ''పెళ్ళికానంత

వరకు 'మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్'లో తిరిగాము కదా, మరి కనీసం ఇప్పుడు 'మోడ్ ఫర్ ఈచ్ అదర్'లోనైనా కన్పించాలి కదా అని అన్నామనుకోండి. ఇక ఆ

చుట్టుపక్కల ఎక్కడా కన్పించరు" "అదీ పెళ్ళి అనే మన వ్యవస్థకున్న ప్రత్యేకత" అంటూ సమాధానం చెప్తున్నంతలో...

"అయితే ప్రియురాలిగా వుండడమే బెటర్ కదా" తన వుచిత సలహాను పారేసిందో ప్రేమిక.

"ఎందుకమ్మా పుష్పకవిమానం లాంటి పురుష హృదయంలో మరో ఆడదానికి చోటిచ్చేలా చేసి, అనుక్షణం తమని వేదనతో కృంగిపోతూంటే, ఓదార్చేందుకా' 'పరపతి' ని ఆశించి, విఫలమై మరింత పిచ్చి వాళ్ళు కావడానికా... ఆ ప్రియురాలి జీవితం— ఇల్లాలుగా రూపాంతరం చెందని ఓ భగ్న ప్రేమికురాలి ఆరోపణ.

"తీయని తలపుటూహల్లో విహరించి, వాస్తవాన్ని అసహ్యంగా ఎదుర్కొనే మానవుని మనుగడ మామూలు జీవితాన్ని సైతం, సైకతంలో కలిపివేస్తుంది. ఆశించిన సత్ఫలితం కనిపించని రేణువుల్లో కలిసిపోతుంది" భావుకతతో జీవించడం తన ప్రవృత్తి. వాస్తవంగా వాటికేమాత్రం అవరోధం కలిగినా తాను సహించలేదా జీవితాన్ని.

'అభినవ్'ని అమితంగా ప్రేమించింది. ఏనాటికైనా ఆ ప్రేమలో తిరస్కృతిని తాను భరించలేదు. అలాగని దగ్గరి తనంలోని నిర్లక్ష్యాన్నీ ఓపలేదు.

ప్రేమలో తృప్తి వుండకూడదు. తృప్తి మనిషిని ముందుకు పోనివ్వదు. తీరని కోరికలే మనిషిని చైతన్యవంతం చేస్తాయన్న తన అభిప్రాయానికి ఓ రూపాన్నిచ్చి, పెళ్ళి కంగీకరిస్తూ తన నిర్ణయాన్ని తెలియజేసింది.

* * *

కరగిపోతున్న కమ్మని కలలోని నా సాహితి

స్వాతి చినుకులా అపురూపంగా నా జీవితంలో వాలి ముత్యమై మెరిసి మురిపించావు. హారమై ఎదలో ఒదిగానన్న అనుభూతిలోంచి తేరుకోకముందే, మన కలల హర్మ్యాలు నిర్మించుకునేందుకు, నీ సహకారాన్ని నాకందించాలని, మన కలయికను కలగా మిగిల్చి కర్తవ్య నిర్వహణలో కదలిపోయావు. మనదైన 'అభినవ సాహితి' నందనవనంలో ఎన్నో వన్నెల చిన్నెల్ని పూయించాలనుకున్నాము. పెళ్ళయిన మూన్నాళ్ళకే ముచ్చటైనా తీరకుండా ఉద్యోగ ధర్మం నా ధర్మపత్నిని దూరతీరాలకు చేర్చింది.

శూన్యంలో వెతుక్కుంటున్న ఆ రూపానికి రూపకల్పన జరిగి ప్రణయ రాగాల్ని ఆలపించే దెప్పుడోమరి. ఎందుకూ కొరగాని ఈ శూన్యాన్ని అర్థయుక్తంగా మార్చే శక్తి నీకుంది. సరదాగా వెళ్ళే ఏ జంటను చూసినా, ఆ 'దృశ్యంలో' నువ్వే అగుపడ్తుంటావు. ఏ పార్టీకి వెళ్ళినా నా డ్రీమ్ గర్ల్ నన్ను డిప్రెస్ చేస్తుంది. ఈ వృద్ధాప్యంలోంచి ఒక్క నిమిషం నిరంతరం శూన్యంలో మాయమవుతూంటే సుధామాధురిని చవిచూపిన నా సాహితీ అధరాలు అలిగి నాతో మాట్లాడ్డం మానేస్తాయేమోనని భయంగా వుంది. వాటికి నా ప్రేమాంజలి సమర్పిస్తూ — ఆరాధించే.

నీ

'అభినవ్'

స్తంభించి.. కాలమానంలో తనకై ప్రత్యేకించుకున్న జీవన పల్లకిలో పయనించే

సాహితి, అనుభూతుల్లోనే ఆశల శిఖరాలను 'అభినవ' రూపంలో అందుకుని, ఆర్తినుండి తృప్తిని, ఆరాటం నుండి ఆలోచనను, ఆవేదననుండి ఆశువును, అనుభవం నుండి అనూహ్యమైన భావావేశాన్ని పొంది తన బ్రతుకు వీణపై ప్రణయరాగాన్ని ఆలపింప జేసుకుంది.

*




